# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 124 | వరంగల్ | శనివారం, 24 జనవరి 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





## ఇంటి మహిళా బాగుంటే కుటుంబం బాగుంటుంది

### కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

ఇంటి మహిళ బాగుంటే కుటుంబం బాగుంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పాలకుర్తిలో ఇందిరా మహిళా శక్తి ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ ను నిర్మించి మహిళలకు కేటాయించడం అభినందనీయం అన్నారు. జిల్లా లో పలు చోట్ల డ్వాక్రా మహిళ సభ్యులతో వనితా టీ స్టాల్ లను ఏర్పాటు చేసి మహిళల అభ్యున్నతికి తోడ్పాటునందిస్తున్నామని తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులను తయారు చేసేందుకు మహిళా సంఘాల సభ్యులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు.స్వయం సహాయక సభ్యులు ప్రభుత్వం ఇస్తున్న ప్రతీ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికం గా అభివృద్ధి చెందాలన్నారు. ఒక కుటుంబం అభివృద్ధి కావాలన్నా, ఒక గ్రామం అభివృద్ధి కావాలన్నా మహిళల పాత్ర చాలా కీలకం అని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంజుల, సర్పంచ్ కమ్మగని విజయ నాగన్న గౌడ్ పాల్గొన్నారు.




# కాంగ్రెస్ హయాంలోనే మహిళలకు పెద్దపీట

- మహిళ అభివృద్ధి ప్రగతికి దిక్సూచి
- మహిళల అభ్యున్నతికి 40 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు
- ప్రతి మహిళ వ్యాపారవేత్తగా అభివృద్ధి చెందడమే సీఎం ధ్యేయం
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**పాలకుర్తి వాణి, జనగామ, పాలకుర్తి :** మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, వ్యాపారవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సాధ్యమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఆయాంలోనే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం జనగాం జిల్లాలో పలు ప్రారంభోత్సవాలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి పాలకుర్తి మండల కేంద్రంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలో 47 లక్షలతో నిర్మించిన ఇందిరా మహిళా శక్తి ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ భోజనశాలను ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ లో డి ఆర్ డి ఓ పి డి వసంత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాలకుర్తిలో నిర్మించిన ఫంక్షన్ హాల్ ను మహిళా సంఘాలకు అప్పగించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మహిళ అభివృద్ధికి నిదర్శనం అన్నారు. మహిళలందరినీ కోటీశ్వరులను చేసి పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు 40 వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందించారని తెలిపారు. రాబోవు రెండు ఏళ్లలో 60 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించి ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి, ప్రజా ప్రభుత్వానికి దొరికిందన్నారు. డ్వాక్రా సంఘాల్లో ఉన్న మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు పదిలక్షల రుణ సహాయాన్ని అందిస్తున్నామని, పదిలక్షల రుణ సహాయం లో నాలుగు లక్షలు రాయితీ ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం 3500 కోట్లు రుణాలు అందించకపోవడంతో మహిళలు ఆర్థికంగా నష్టపోయారని తెలిపారు.

**వడ్డీ లేని రుణాలతో అభివృద్ధి : యశస్విని రెడ్డి**

మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల ఇందిరా మహిళా శక్తి ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ భోజనశాల ప్రారంభ కార్యక్రమం అనంతరం మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మహిళలకే పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసి ఆదుకుంటుందని తెలిపారు. 2 వేల కోట్లతో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు.



# సమన్వయంతో పనిచేసి జాతర సక్సెస్ చేద్దాం

**వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**




**పాలకుర్తి వాణి, వరంగల్ :** మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీస్, ఆర్టీసీ అధికారులతో సమన్వయ సమావేశాన్ని శుక్రవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. గత జాతర ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన ప్రాంతాలు, కారణాలతో పాటు, పోలీస్, ఆర్టీసీ సంయుక్తం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా మేడారం జాతర ఆర్టీసీ శాఖ చేసిన ఏర్పాట్లపై ఆర్టీసీ రీజినల్ మేనేజర్, విజయ భాను పోలీస్ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మేడారం తరలి వస్తున్న భక్తుల రద్దీని గమనిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తూ చర్యలు తీసుకోవాల్సి వుంటుందని, మేడారంకు వెళ్లే మార్గంలో బస్ నిలిపి వేసి ప్రయాణికులకు టికెట్లు జారీ చేయద్దని, గతంలో సమస్యలు సృష్టించిన డ్రైవర్ల విధుల్లోకి తీసుకోవద్దు, డ్రైవర్లకు తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలి. ఈ సమావేశం లో డీసీపీలు అంకిత్ కుమార్, దార కవిత, ఆర్టీసీ , ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, జానీ నర్సింహులు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్. యం లు భాను కిరణ్, మహేష్, డిపో మేనేజర్లు రవి చందర్, అర్పిత,ధర్మాసింగ్, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాత ఇతర పోలీస్, ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# సామూహిక అక్షరాభ్యాసం

**పాలకుర్తి వాణి, తరిగొప్పుల :** వసంత పంచమి పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా 6 నెలల తరువాత పిల్లలకు అదనపు పౌష్టికాహారం అందించాలని, పోషణ పారిశుధ్యం, పరిశుభ్రత ప్రాముఖ్యత, పోషకాహార లోపం వల్ల కలిగే అనర్ధాలు తల్లులకు వివరించి సంతులిత ఆహారంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్య లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు విద్యార్థుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

పాలకుర్తి వాణి, తరిగొప్పుల : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని తహసీల్దారు మొగుళ్ళ మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ ఓటరు దినోత్సవం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మందాడపు రామారావు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆంధ్రయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సర్వేయర్ శ్రీనివాస్, గ్రామ పాలన అధికారులు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యం

**పాలకుర్తి వాణి, జనగామ :** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ శ్రీ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పేరెంట్స్ తో మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ ప్రజా ప్రభుత్వం, ఇంటర్మీడియట్ బోర్డు ఉచిత విద్య, అడ్మిషన్స్, పాఠ్య పుస్తకాలు, ఆధునిక తరగతి గదులు, డిజిటల్ క్లాస్ రూమ్స్, అన్ని సౌకర్యాలతో సైన్స్ ల్యాబ్స్, ఆన్లైన్ అటెండన్స్ మరియు తల్లితండ్రులకు మెస్సేజ్ లు, విద్యార్థులకు చదువుతో పాటు ఆట స్థలాలు, ఆట వస్తువులు సమాకూర్చడం, యోగ మానసిక వికాస తరగతులు, స్టూడెంట్స్ కౌన్సిలర్స్ ఇలా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నది. ఈ సౌకర్యాలను విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఉపయోగించుకోని రాబోయే ఎగ్జామ్స్ లో ఉత్తమ ఫలితాలు సాధించడమే ముఖ్య లక్ష్యం అని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ లెక్చరర్ వేముల శేఖర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవి ప్రసాద్, విద్యార్థుల తల్లితండ్రులు, అధ్యాపకుల బృందం పాల్గొన్నారు




# మండల కేంద్రానికి వైన్స్ తరలించాలి

**బీజేపీ మండల అధ్యక్షులు నగేష్ గౌడ్**

**పాలకుర్తి వాణి, జఫర్ గడ్ :** జనగాం జిల్లా జఫర్ గడ్ మండలం కి జనాభా లెక్కల ప్రకారం 3 మద్యం దుకాణలు ప్రభుత్వం కేటాయించిందని బి జెపి మండల అధ్యక్షుడు కొరుకొప్పుల నగేష్ గౌడ్ పేర్కొన్నారు.మండలం లో 40వేల పైచిలుకు జనాభా ఉందని,మండలానికి వచ్చిన 3వైన్స్ లు కేటాయించారా అని అన్నారు.జఫర్ గడ్ మండల కేంద్రానికి ఒకటి, కూనూర్, ఉప్పుగల్లు కేంద్రంగా ఒక్కటి,సూరారం కేంద్రంగా ఒక్కటి తరలించాలని ఆయన అన్నారు. మద్యం వ్యాపారులు అన్నీ వైన్స్ లు కలిపి ఒక దగ్గర ఏర్పాటు చేసి సిండికెట్ పేరు తో ప్రజలను పిడిస్తున్నారని తెలిపారు. మద్యం షాప్ వ్యక్తి కనుసన్నలో అధికారులు ఉన్నారని అన్నారు.బెల్టు షాప్ లు ప్రోత్సాహిస్తూ గౌడ కులం ఉనికిని దెబ్బ కొడుతున్న సిండికేట్ దందా చేస్తున్నారని తెలిపారు. జనగామ జిల్లా కేంద్రం గా సంఘటితంగా పోరాటానికి సిద్ధం అయితేనే సిండికేట్ వ్యాపారన్ని ఆపగలమని అన్నారు.

# జీవితానికి ఇంటర్ తొలి మెట్టు

**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశంకు కళాశాల ప్రిన్సిపాల్ జనగామ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కల్లూరు జితేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంకు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు విచ్చేసి ఈ సమావేశంలో వారి వారి అభిప్రాయాలను వ్యక్త పరిచారు. జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కల్లూరి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల్లో శక్తి, సామర్థ్యాలను పెంపొందించుటకు ప్రభుత్వం నూతన వరవడిని అవలంబిస్తుందన్నారు. తమ పిల్లలు ప్రతిరోజు కళాశాలకు వచ్చే విధంగా చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదని, ఆ విద్యార్థులను పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యేటట్లు చూసే బాధ్యత మాదని, విద్యార్థుల యొక్క జీవితానికి ఇంటర్ తొలి మెట్టు, విద్యార్థి దశలో బాగా కష్టపడి చదువుకున్నట్లయితే రేపటి భవిష్యత్తు మంచిగా ఉంటుందన్నారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొలిపాక భాస్కర్ పాల్గొన్నారు.




# మాజీ మంత్రి ఎర్రబెల్లి అడ్డుకున్న పోలీసులు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కేటీఆర్ కి సిట్ నోటీసులు కాంగ్రెస్ సర్కారు నాటకం అన్నారు.పాలన గాలికి వదిలి సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పసలేదని అత్యున్నత న్యాయస్థానాలు తేల్చి చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో నాటకానికి తెరలేపి ప్రజలని పక్కదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదంగా మారిందని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నోటీసులు ఇచ్చినా న్యాయపరంగా ఎదుర్కొంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంతకుముందే చెప్పారని ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341